క్లుప్తంగా

ఆపదలో అండగా..



శ్రీనివాసరావుకు నగదు అందజేస్తున్న దృశ్యం

అరసవల్లి: జిల్లా కేంద్రంలోని ఆరోగ్యశ్రీ కార్యాలయంలో పనిచేస్తున్న ఆరోగ్యమిత్ర దివికాల శ్రీనివాసరావు తీవ్ర అనారోగ్యానికి గురికావడంతో సహచర ఆరోగ్యమిత్ర అలికాన రాజారావు రూ.10 వేల ఆర్థిక సాయం గురువారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రకాషరావు మాట్లాడుతూ తోటి ఉద్యోగులు కష్టాల్లో ఉంటే సహచరులు సాయం అందించడం గొప్ప విషయమన్నారు.

పంట హక్కు పత్రాలపై అవగాహన



మాట్లాడుతున్న తహసీల్దార్ వేణుగోపాలరావు

జి.సిగడాం: కౌలు రైతులకు పంట హక్కు పత్రాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావు సిబ్బందికి సూచించారు. గురువారం తన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో డీటీ నిర్మల, భూసర్వే డీటీ హనుమంతురావు, ఆర్ఐ రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

కమ్మవానిపేటలో పశువైద్య శిబిరం



పశు వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: కమ్మవానిపేటలో పశుసంవర్ధక శాఖ, రిలయన్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం పశువైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ వై.సాయిప్రసాద్ 51 పాడి ఆవులకు గర్భకోశ చికిత్సలు చేశారు. పాడి రైతులకు మినరల్ మిక్సర్ ప్యాకెట్లు, మందులు అందజేశారు. వైద్య సిబ్బంది, రిలయన్స్ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సాయం



జానకమ్మకు రూ.50 వేలు అందిస్తున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: పొన్నాడ పంచాయతీ బింగిపేట గ్రామానికి చెందిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వేతనదారు ముంగి సూరయ్య ఇటీవల ఉపాధి పనిచేస్తూ వడదెబ్బకు గురై మృతి చెందాడు. మృతుని భార్య జానకమ్మకు ప్రభుత్వం రూ.50 వేలు మంజూరు చేయడంతో గురువారం ఎంపీపీ మొదలవలస చిరంజీవి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఏపీఓ శోభాదేవి, నాయకులు మాడుగుల మురళీధర్ బాబా, నేతింటి నీలమప్పడు, డొంక వెంకటరమణ, కొత్తకోట సూర్యారావు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో క్రమశిక్షణ కీలకం



భూమి పూజ నిర్వహిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: విద్యార్థులు క్రమశిక్షణ అలవరుచుకోవాలని పారిశ్రామికవేత్త సూర శ్రీనివాసరావు అన్నారు. తోటపాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం సరస్వతీదేవి విగ్రహ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ కంటే మెరుగైన ప్రమాణాలతో కూడిన విద్య అందిస్తున్నాయని చెప్పారు. నాడు-నేడు, అమ్మ ఒడి, జగనన్న విద్యా కానుక వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్యార్యక్రమంలో హెచ్ఎం పొన్నాడ వెంకటనాగేంద్ర, కార్పొరేషన్ డైరెక్టర్ కళ్లేపల్లి తిరుపతిరావు పాల్గొన్నారు.

నవోదయకు విద్యార్థుల ఎంపిక

జి.సిగడాం: బాతువ గ్రామంలో శ్రీరామ మోడల్‌స్కూల్ చెందిన ముళ్ల హేమచరణ్, వందాన రేవంత్ నవోదయ విద్యాలయానికి ఎంపికైనట్లు చైర్‌పర్సన్ బూటు ధనలక్ష్మి, ప్రిన్సిపాల్ బూటు లక్ష్మణరావు తెలిపారు. వీరిని గురువారం అభినందించారు.

శ్రీకాకుళం రూరల్: ఎస్ఎస్‌వలస పంచాయతీ పీఆర్‌హెచ్ కాలనీకు చెందిన మట్ట రాఘవేంద్ర నవోదయ 6వ తరగతి పరీక్షల్లో అర్హత సాధించాడు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

జగన్నాథ నమోస్తుతే..!



మొండేటివీధిలో కూర్మావతారంలో జగన్నాథుడు



పాండ్రంగివీధిలో శ్రీకృష్ణావతారంలో..



గుజరాతిపేటలో కాళీయమర్దన అవతారంలో

శ్రీకాకుళం కల్చరల్: పట్టణంలోని గుజరాతిపేటలో జగన్నాథస్వామి దేవాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రథయాత్ర ఉత్సవాల్లో భాగంగా స్వామివారు గురువారం కాళీయమర్దనుడిగా భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు పెంట సోదరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఇల్లీసుపురం కూడలిలోని జగన్నాథ స్వామిని కూర్మావతారంలో అలంకరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు బాలకృష్ణ పాణిగ్రహి, భక్తులు పాల్గొన్నారు. పాండురంగవీధిలోని శ్రీరామ మందిరంలో స్వామివారు శ్రీకృష్ణావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు వేదుల ప్రదీప్ శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మగటపల్లి నరసింహమూర్తి, భక్తులు పాల్గొన్నారు. మొండేటివీధిలోని శివకామేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో స్వామివారిని కూర్మావతారంలో అలంకరించారు.



ఇల్లీసుపురంలో కూర్మావతారంలో జగన్నాథస్వామి

లావేరు: మండలంలోని మురపాకలో ఈ నెల 20 నుంచి జరుగుతున్న జగన్నాథస్వామి యాత్ర ఉత్సవాలు గురువారంతో ముగిశాయి. మురపాక, పీబీనగర్, సీహెచ్ అగ్రహారం, గుంటుకుపేట, చిన్నయ్యపేట గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. పురోహితులు జంధ్యాల వెంకటసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన రథయాత్రలో భారీగా భక్తులు పాల్గొన్నారు.



లావేరు: మురపాకలో రథయాత్ర ఉత్సవంలో పాల్గొన్న భక్తజనం

24న కోర్టు ఆవరణలో ఉచిత వైద్య శిబిరం



మాట్లాడుతున్న బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సూర్యారావు, రాము

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లా కోర్ట్ ఆవరణలోని బార్ అసోసియేషన్ నూతన భవనంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 24న ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ఎన్ని సూర్యారావు, పొన్నాడ రాము తెలిపారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రాణదాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంతో పాటు దంత, స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మెడికవర్ హాస్పిటల్, సంజన డెంటల్ క్లినిక్ సిబ్బంది నేతృత్వంలో ఉదయం 9.30 గంటలకు కార్యక్రమం మొదలవుతుందని చెప్పారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా శిబిరాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. న్యాయవాదులు, కోర్టు సిబ్బంది వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఇంటి గోవింద్, కె.రాంబాబు నాయుడు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



వరి విత్తనాలు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

లావేరు: రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ మీసాల సీతన్నాయుడు అన్నారు. కలిశెట్టిగూడెంలో రైతు భరోసా కేంద్రం వద్ద గురువారం రైతులకు వరి విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏడీఏ వి.శ్రీనివాసరావు, వ్యవసాయాధికారి డి.మహేష్‌నాయుడు, ఎంపీడీఓ కె.సురేష్‌కుమార్, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు గొర్లె అప్పలనాయుడు, నాయకులు పెదనాయిని చిట్టిబాబు, బొడ్డ రవిబాబు, ఆర్బీకే వీఏఏలు, వీహెచ్ఏలు, రైతులు పాల్గొన్నారు.

త్వరలోనే ఇంద్రపుష్కరిణి పనులు ప్రారంభం



పుష్కరిణి ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఈఈ దుర్గేష్‌కుమార్

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయ ఇంద్రపుష్కరిణి అభివృద్ధి, పునరుద్ధరణ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని దేవదాయ శాఖ ఈఈ టి.దుర్గేష్‌కుమార్ తెలిపారు. గురువారం అరసవల్లిని సందర్శించి పుష్కరిణి పనుల ప్రాంతాలను పరిశీలించారు. రాష్ట్రంలోనే అద్భుత పుష్కరిణిగా తయారు చేయాలని మంత్రి ధర్మాన ప్రసాదరావు సూచించారని.. ఈమేరకు డిజైన్లను కూడా ఆయనకు చూపించినట్లుగా ఈవో వి.హరిసూర్యప్రకాష్ ఆయనకు వివరించారు. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఆహ్లాదకర వాతావరణంలో పుష్కరిణి పరిసరాలుండేలా డిజైన్లను సిద్ధం చేశామని వివరించారు. అంతకుముందు ఈఈ ఆదిత్యున్ని దర్శించుకున్నారు. ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మ తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో దేవదాయ శాఖ డీఈ కె.కృష్ణ, ఏఈలు శివప్రసాద్, టి.చందన, సీనియర్ అసిస్టెంట్ కృష్ణమాచార్యులు, సర్వేయర్ దుర్గాప్రసాద్, నేతేటి హరిప్రసాద్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో హోమం



హోమం నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: బలగలో నాగావళి నది ఒడ్డున ఉన్న బాల త్రిపుర కాలభైరవ పీఠం దేవాలయంలో జరుగుతున్న వారాహి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం సామూహిక హోమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పీఠం నిర్వాహకులు గణేష్ గురూజీ ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమార్చనలు, యంత్రపూజ, ద్వాదశి హారతులు, ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యనందించాలి



మాట్లాడుతున్న లావేరు ఎంఈఓ ఈశ్వరరావు

లావేరు: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఎంపీడీఓ కె.సురేష్‌కుమార్, ఎంఈఓ ఎల్.ఈశ్వరరావు అన్నారు. లావేరు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు నేడు పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. జగనన్న విద్యాకానుక కిట్లను సక్రమంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. సమావేశంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, ఎంఈవో-2 మజ్జి మురళీకృష్ణారావు, ఐసీడీఎస్ పీవో ఝాన్సీరాం, సీఆర్పీలు, హెచ్ఎంలు పాల్గొన్నారు.

'రోగుల వివరాలు నమోదు చేయాల్సిందే'

అరసవల్లి: జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లోనూ వివిధ వ్యాధులతో చేరిన రోగుల వివరాలను రోజూ ప్రత్యేక రిజిస్టర్‌లోనూ, అలాగే తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, డీఎంహెచ్ఓ డాక్టర్ బి.మీనాక్షి ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలో పలు ప్రైవేటు ఆస్పత్రులను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ మలేరియా, డెంగీ, టీబీ, టైఫాయిడ్, చికున్ గున్యా, రేబిస్ వంటి పలు వ్యాధులను ప్రభుత్వం నోటిఫైడ్ వ్యాధులుగా గుర్తించిందని, ఈ వ్యాధులతో బాధపడి ఆస్పత్రులకు వచ్చిన వారికి మెరుగైన చికిత్సను అందించాలని వైద్యులకు సూచించారు. అలాగే ఆస్పత్రిలో చేరిన ప్రతి రోగికి చెందిన వివరాలను ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా పొందుపర్చాలని సూచించారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆమె వెంట జిల్లా వైద్యశాఖ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

మురపాకలో ఏటీఎం కేంద్రం ప్రారంభం



ఏటీఎం సెంటర్‌ను ప్రారంభిస్తున్న నాయకులు

లావేరు: మండలంలోని మురపాకలో ఏర్పాటు చేసిన హిటాచీ ఏటీఎం కేంద్రాన్ని గురువారం వైఎస్సార్ సీపీ నాయకులు తేనేల విద్యాసాగర్, పెయ్యల లక్ష్మణరావు, ఉప సర్పంచ్ వడ్డి సూర్యకుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో హిటాచీ స్టేట్ మాస్టర్ ఫ్రాంఛీస్ పిసిని రాంబాబు, నిర్వాహకులు పందిరి శ్రీనివాస్, పి.లక్ష్మణ్ పాల్గొన్నారు.

బొంతలకోడూరులో ఉపాధి పనులు ప్రారంభం

ఎచ్చెర్ల క్యాంపస్: బొంతలకోడూరులో ఇటీవల ఆక్రమణలు తొలగించిన మలిపెద్దివాని కోనేరు (3.61 ఎకరాలు)లో ఉపాధి పనులను గురువారం సర్పంచ్ పంచిరెడ్డి రాంబాబు ప్రారంభించారు. సాంకేతిక సహాయకుల సూచనలు పాటించి వేతనదారులు గరిష్ట వేతనం పొందాలన్నారు. కార్యక్రమంలో ఏపీవో శోభాదేవి, ఎంపీటీసీ మాడుగుల జగదీశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

లావేరు: ఇజ్జాడపాలెం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం బొడ్డేపల్లి రాజగోపాలరావు శతజయంతి వేడుకల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన ముగ్గురు విద్యార్థులకు హెచ్ఎం గురుగుబిల్లి దామోదరరావు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పీఎంసీ చైర్మన్ కె.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు స్వర్ణకుమారి, ఇందిరాదేవి, సూర్యారావు, మోహనరావు పాల్గొన్నారు.

ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు



వెద సాగుపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

జి.సిగడాం : ఆధునిక పద్ధతులతో యంత్రాలు వినియోగిస్తూ సాగు చేయడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చునని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఏరియా మేనేజర్ బి.లక్ష్మీనరసింహమూర్తి అన్నారు. గురువారం పాలఖండ్యాం సర్పంచ్ దారబోయిన రెయిమ్మ వ్యవసాయ క్షేత్రంలో యంత్ర సాయంతో వెదసాగు చేసే పద్ధతిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విధానంలో ఎకరాకు 12 కేజీల వరి విత్తనాలు సరిపోతాయన్నారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధి ఉదయ్‌కుమార్, వెంకటఅప్పారావు, ధర్మారాజ్, లక్ష్మణరావు, పాపారావు పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్‌తో ఆరోగ్య భరోసా



జి.సిగడాం: రోగులకు వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యులు

జి.సిగడాం: ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా పల్లె ప్రజలకు ఇంటి వద్దే వైద్యసేవలు అందుతున్నాయని జి.సిగడాం వైద్యాధికారి యశ్వంత్ అన్నారు. గురువారం వాంద్రంగి సచివాలయం వద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌వీ రమాదేవి, ఎంఎల్‌హెచ్‌పీ సంధ్యారాణి, హెల్త్ అసిస్టెంట్ పేడాడ సత్తెరాజు, ఏఎన్ఎం అన్నపూర్ణ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చినరావుపల్లిలో వైద్య సేవలు

ఎచ్చెర్ల క్యాంపస్: చినరావుపల్లిలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది గ్రామస్తులకు ఆరోగ్య తనిఖీలు నిర్వహించారు. మధుమేహం, రక్తపోటు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు కిశోర్, సిబ్బంది పాల్గొన్నారు.

పదో తరగతి టాపర్లకు అభినందనలు



విద్యార్థులను అభినందిస్తున్న పూర్వవిద్యార్థుల సంఘం ప్రతినిధులు

శ్రీకాకుళం/శ్రీకాకుళం కల్చరల్: పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు, కృషి చేసిన అధ్యాపక బృందానికి ఎన్టీఆర్ మున్సిపాల్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.జి.కె.మూర్తి, జె.భీమశంకరరావు అభినందించారు. నియోజకవర్గ స్థాయిలో రెండో స్థానం సాధించిన కొత్తకోట తేజస్విని, ప్రతిభ కనబర్చిన సుధీర్, చాందినిలతో పాటు ప్రధానోపాధ్యాయుడు దేవదత్తానంద్‌కు, ఉపాధ్యాయులకు జ్ఞాపికలను అందజేసి సత్కరించారు. పూర్వవిద్యార్థులు ప్రకాశరావు, మల్లిబాబు, ఫల్గునరావు, ప్రసాద్, కామరాజు పాల్గొన్నారు.

టీచర్ల బదిలీల్లో అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

శ్రీకాకుళం న్యూకాలనీ: ఉపాధ్యాయ బదిలీల్లో అక్రమాలకు, అవకతవకలకు పాల్పడిన జిల్లా అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జిల్లా ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పేడాడ కృష్ణారావు, ఎస్.నరసింగరావు, కొమ్ము అప్పలరాజు, ఎస్వీ రమణమూర్తి, పడాల తమ్మినాయుడు, గురుగుబెల్లి భాస్కరరావు తదితరులు డిమాండ్ చేశారు. గురువారం వారు శ్రీకాకుళంలో విలేకరులతో మాట్లాడుతూ రీఅపోర్షన్ ఉత్తర్వులు 117 మార్గదర్శకాలను అడుగడుగునా ఉల్లంఘిస్తూ డీఈఓతో పాటు కార్యాలయ సిబ్బంది చేతివాటం చూపించారని ఆరోపించారు. ఎంటైటిల్మెంట్ పాయింట్స్ ఇవ్వడంలో అవకతవకలకు పాల్పడ్డారని దుయ్యబట్టారు. డీఈఓ నిర్లక్ష్యం కారణంగా ఎంతోమంది ఉపాధ్యాయులకు అన్యాయం జరిగిందన్నారు. బదిలీల్లో అవకతవకలపై రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని, బాధ్యులపై తగు చర్యలు తీసుకునే వరకు వదిలిపెట్టేది లేదని వారు స్పష్టం చేశారు. అనంతరం డీఈవోకు వినతిపత్రం అందించారు.

'ఉపాధి'ని సొంత పనిగా భావించాలి



వేతనదారులతో మాట్లాడుతున్న డ్వామా పీడీ చిట్టిరాజు

గార : వేతనదారులు ఉపాధి పనులను సొంత పనులుగా భావించాలని జిల్లా నీటియాజమాన్య సంస్థ సంచాలకులు జి.వి.చిట్టిరాజు అన్నారు. గార మండలంలోని రామచంద్రపురం, అంపోలు, సతివాడ పంచాయతీల్లో చేపడుతున్న పనులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలసల నివారణ, సుస్థిర వనరుల సృష్టి ఉపాధి హామీ పథకంలో భాగమేనన్నారు. వేతనదారులు రెండుపూటలా కనీసం ఆరుగంటలు పనిచేస్తే రూ.272 పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఏపీఓ సంధ్యారాణి, సుకుమారి, జేఈ నరన్నునాయుడు, సర్పంచ్, ఎంపీటీసీ పాల్గొన్నారు.

పేదరికం నుంచి విముక్తి కలిగేలా పాలన



మాట్లాడుతున్న ఎంపీపీ మొదలవలస చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: పేదరిక రేఖ (బీపీఎల్) నుంచి పేదలకు విముక్తి కలిగేలా ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. పల్లెపల్లెకు ఎంపీపీ 22వ రోజు కార్యక్రమం గురువారం బుడగుట్లపాలెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం నిర్మూలనే ధ్యేయంగా ప్రభుత్వం నవరత్నాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని ప్పారు. బుడగుట్లపాలెంలో మహిళా స్వయం సహాయ సంఘాలకు రూ.2.67 కోట్ల మేర లబ్ధి చేకూరిందని వివరించారు. కార్యక్రమంలో నాయకులు మాడుగుల మురళీధర్‌బాబా, బెండు రామారావు, బగ్గు రాజారావు, మూగి శ్రీరాములు, బోర సాయిరాం, అంబటి రాంబాబు, మద్దు లక్ష్మణరావు పాల్గొన్నారు.